RNI APTEL / 2006 / 17980 POSTAL REGD. VSP / 142 / 2018 - 2020


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD.NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM.
ఎడిటర్ : వై.కనకరాజు
● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu
Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

సంపుటి Vol | 13   సంచిక No | 17   2019 ఏప్రిల్ April | 16-30   పేజీలు Pages | 8   వెల Rate | ₹ 5



CHRISTAVANAADU,
P.B.No. : 2, Old Dairyfarm(Po),
Adarsh Nagar,
Visakhapatnam - 530 040.


యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★



## సర్వశక్తుడు

భూమిపై మనిషెంత గొప్పవాడైనను తన కళ్లెదుట జరుగు అనేక క్రియలను చూచువాడిగానే మిగిలి పోతున్నాడేగాని శాసించలేకపోవు చున్నాడు. ఇందుకు మనకెన్నో ఉదాహరణలు ఆలోచిస్తున్న కొలది తెలుస్తూనే ఉంటాయి. కొన్నిటిని తెలుసుకుందాం. సూర్య, చంద్ర, భూమి, నక్షత్ర, గ్రహాల కదలికలు తుఫాన్లు, 2లో



కోరికను గెలిచినవాడే గొప్పవాడు

డా.కందాడై రామానుజాచార్యులు



దేవునివైపు చూపు తగ్గింది మనుష్యుల వైపు పెరిగింది

- బిషప్ ధనరాజు కోట, హైద్రాబాద్



నాయకుడు అంటే నమ్మించేవాడు కాదు, నడిపించేవాడు

పవన్ కళ్యాణ్
'గోపాల గోపాల' చిత్రంలో



హక్కులకోసం పోరాడాలా?

4లో : జార్జి చీడి



నేను నీకు తోడై యున్నందున వారు నీపైని విజయము పొందజాలరు

7లో

-డా.జాయ్ చెరియన్



బోధకులు 'హల్లెలూయ' అంటే ఏమౌతుంది!

పి.జె.స్టీఫెన్ పాల్

విచిత్రమైన బోధ! 2లో



ప్రకటన గ్రంథం వివరణ

6లో

- పాస్టర్ అబ్రహాం

## ప్రశ్నలు

పాత నిబంధన

1. 'దానియేలు' గ్రంథమునకు గ్రంథకర్త ఎవరు?
   పాతనిబంధన నుండి రెండు రిఫరెన్సులివ్వండి

నూతన నిబంధన

2. పేతురు 'తాను చెప్పినది తానెరుకయే చెప్పెను' ఎరుగక చెప్పినదేమిటి?

బహుమతి : లిఖితపూర్వక జవాబులు ఎవరు ముందు పంపితే వారికి ప్రశ్నకు రూ.500/-లు చొప్పున ఎంఓ ద్వారా పంపుతాం.



డా.జాన్ దేవదాస్, హైద్రాబాద్

## నిరాటంకంగా అయిదేండ్ల పాలన సాగించినందుకు దేవునికి స్తోత్రం







2014లో దేశ ప్రధానిగా అధికారం చేపట్టిన నరేంద్రమోడి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కె.చంద్రశేఖర్‌రావుల పాలన అయిదేండ్లు సంపూర్ణంగా సాగేందుకు ప్రార్థించాలని 'క్రైస్తవనాడు' కోరింది.. ప్రార్థించింది. ప్రార్థనకు జవాబుగా వారికి ఆయుష్షు, ఆరోగ్యాన్ని దయచేసిన దేవునికి స్తోత్రము – ఎడిటర్.

## సువార్త ప్రకటించడానికి పర్మిషన్ అవసరమా?

ఆర్టికల్ 25 ప్రకారం మతాన్ని ఆచరించవచ్చు, ప్రకటించవచ్చు. ఇది భారత పౌరులందరికీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కు. అయితే సువార్త ప్రకటించవద్దు, ప్రకటించాలంటే పర్మిషన్ తీసుకోవాలని ఎవరైనా అడ్డుకుంటే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా పోలీసులు వారిపై చర్యలు తీసుకోనియెడల U/S 200 Cr.P.C ప్రకారం మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేయవచ్చు. ఒకవేళ ఫిర్యాదుదారులు ఎస్.సి./ఎస్.టి. వర్గాలకు చెందినవారైతే U/S 14 (1) SC/ST (POA) Act, 2015 r/w 200 Cr.P.C ప్రకారం ఎస్.సి./ఎస్.టి కోర్టులో ఫిర్యాదు చేయవచ్చు లేదా నేరుగా హైకోర్టులో ఆ ప్రకారం రిట్ వేసుకోవచ్చు. మరియు బైబిల్‌లో ఉన్నది చెప్పవద్దు అనే నిబంధనలు ఎక్కడా లేవు. శాంతియుతంగా సమావేశమవడం, సువార్త ప్రకటించడం భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. కాబట్టి సువార్త ప్రకటించడానికి ఎవరి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు.



(హైద్రాబాద్‌లో మర నాత థియోలాజికల్ సెమినరీ ద్వారా సేవలందిస్తున్న డా.నిరీక్షణ కె.కంచర్ల గారిని ఓసారి కలిసినప్పుడు 'మనవాళ్లు సువార్త చేస్తుంటే ఇతరులు ఆటంకపరుస్తునన సందర్భాలు వింటున్నాం. అందుకు సంబంధించి చట్టం ఏమంటోందని' అడిగా. అందుకు వారు ఈ విధంగా పంపారు. సువార్తికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్న అనేకుల కోరికపై దీన్ని ప్రచురించాం. దీనిపై మీకేసందేహమున్నా మాకు తెలుపగలరు - బ్రదర్ వైకెయార్.

## విజయనగరంలో అనేక కార్యక్రమాల్లో.. 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్



'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్' సెక్రటరీగా దశాబ్దం పైబడి సేవలందిస్తున్నారు డా.ఆర్.ఎస్.జాన్. సంఘం తరపున ఏ కార్యక్రమం చేయాలన్నా ముందుండేది మా ఆర్.ఎస్.జానే అని సేవకులు సహితం సాక్ష్యమిస్తుంటారు. గుడ్ ఫ్రైడే రోజుల్లో 'ఈస్టర్ కంటాటా' అనే నాటికను విజయనగరంలోనూ, బొబ్బిలిలోనూ సమయానుకూలంగా ప్రదర్శింపజేసారు డా.ఆర్.ఎస్.జాన్. సంఘంలో ఆయన చేసే కార్యక్రమాలకు లెక్కేలేదు.

## 'సంఘ' సేవలో.. బ్రదర్ జోషి



హైద్రాబాద్: యేసు అనుచరులు వ్యవస్థాపకులు బ్రదర్ జోషి అంటే తెలియని క్రైస్తవులు బహు అరుదు. దశాబ్దాలుగా ఆయన చేసిన, చేస్తున్న సేవలు అలాంటివి మరి. గత కొన్నేండ్లగా ఆయన రాస్తున్న రాతలుగాని, టివీల్లో బోధిస్తున్న బోధలుగాని క్రైస్తవుల్లో సంచలనాలకు తెరతీస్తున్నాయి. అనేకమంది దుర్బోధకులకు, దురాశాపరులకు చెమటలు పట్టిస్తూనే ఉన్నాయి. ఆ యా విషయాలు అట్టివారిని దేవుని తీర్పులోకి నెట్టేస్తున్నాయి. ఆలోచనాపరులైన వారిని ప్రభువులో మరింత బలపరుస్తున్నాయి. ఇప్పుడు వారి కుమారుడు బ్రదర్ భక్తసింగ్ సేవలో రాణిస్తున్నారు. సంఘ నిర్మాణంగావించి కాపరిగాను వాడబడేందుకు దూసుకెళున్నారు. బ్రదర్ జోషి వయసులో పెద్దవారైనా, ఆరోగ్యం సహకరించకున్నా ప్రభు సేవలో ముందుకు సాగుతున్నారు. వారి పరిచర్యలకోసం ప్రార్థించేవారనేకులు.

## సేవలో.. చిత్ర విచిత్రాలు



యేసు, ఆయన శిష్యులు చేసిన సేవను గురించి పరిశుద్ధ గ్రంథంలో దేవుడు వ్రాయించిందానికి భిన్నంగా నేడు అనేకులు చేయుట కడువిడ్డూరమంటూ తెలంగాణ రాష్ట్ర సంగారెడ్డి జిల్లాలో పాస్టర్‌గా సేవచేస్తున్న శ్రీమతి రేచల్ అలీస్ గారు ఓ సందర్భంలో నాతో పంచుకున్న విషయాలు, వాటి భావాన్ని మీకిలా అందిస్తున్నాం. చదివి మీ స్పందననూ తెలపండి – బ్రదర్ వైకెయార్

- పౌలు ఒకేచోట జనాల్ని సమకూర్చి బోధించలేదు. వారియొద్దకు వెళ్లి చెప్పాడు. అందుకు విరుద్ధంగా నేడనేక సేవకులు జనాల్ని కూర్చేందుకు కొంత ధనం వెదజల్లుతూ మరింత కూర్చుకొంటున్నారు.
- ప్రతీచోటా యేసుకు శిష్యులను తయారుచేసాడు. నేడనేక సేవకులు ఎన్నిచోట్ల శిష్యుల్ని తయారు చేస్తున్నారు? అన్నిచోట్లా వారే కనబడుతున్నారుగా! అందుకు సినీమాల్లా తెరలను వాడుతున్నారు.
- తనతో ఉన్నవారినే వాడుకొని ప్రతీ స్థలాన్ని, ఇంటిని సేవకై వాడాడు. సేవంటూ రకరకాల మాటలతో మభ్యపరుస్తూ యువత నుంచి పెద్దవాళ్లను సహితం వాడుకొంటూ 'తమ' పనులు 'ఉచితంగా' చేయించుకొంటున్నారు!
- నేడు గాస్పల్ అన్నది ఫక్తు వ్యాపారమైంది. కొంత పెట్టుబడి, అత్యధిక రాబడికై రకరకాల విన్యాసాలు సహితం చేస్తున్నారు. అమాయక విశ్వాసుల సొమ్ములను కొల్లగొడుతున్నారు. అవునో కాదో ఆలోచించండి!



## పాస్టర్ షద్రక్ ఆధ్వర్యంలో ప్రతినెలా ఆఖరు తేదీన జరుగుతున్న ప్రాణసహాయ కూడిక

హైద్రాబాద్ దమ్మాయి గూడ ప్రాంతంలో సేవ చేస్తున్న పాస్టర్ షద్రక్ ప్రతినెలా ఆఖరు తేదీన 'ప్రాణసహాయకూడిక' పేరుతో సంపూర్ణ రాత్రి ప్రార్థన చేస్తుంటారు. పరిసర ప్రాంత సేవకులు పాల్గొంటారు. ఈ కూడికలో పాల్గొనే అవకాశం అందరికీ ఉంది.

## కుటుంబానికి ఆశీర్వాదం నీవే!



రాజమహేంద్రవరంలో సేవ చేస్తున్న 'యంగ్ హోలీ టీం' అధినేత డా.జాన్‌వెస్లీ ఓ టివి ఛానల్లో మాట్లాడుతూ ఇలా అన్నారు...

నీ కుటుంబం మారకపోవడానికి నీవే అడ్డుబండవేమో? ఆలోచించు! నీలో ఉన్న విధేయత నీ కుటుంబానికి ఆశీర్వాదాన్ని తీసుకొస్తుంది. అది బలులు అర్పించుటకంటె శ్రేష్ఠము.

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక




దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో...**
**13వ సంవత్సరం.**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# నమ్మకం



లోకాన అనేక రకాల నమ్మకాలను గూర్చి వింటుంటాం, చూస్తుంటాం. క్రైస్తవుల్లో ఆ నమ్మకం ఎలా ఉండాలని ఆలోచిస్తే.. క్రీస్తు పేరుతో క్రైస్తవులమని పిలువబడినంత మాత్రాన క్రైస్తవులమవలేమని గుర్తెరగాలి. దేవుడు మనల్ని నమ్ము విధంగాను లోకం మనల్ని నమ్ము విధంగాను జీవిస్తేనే క్రైస్తవజీవితానికొక అర్థం పరమార్థం ఉన్నట్లు. మనచుట్టు పట్ల ఉన్నవారే మనల్ని గౌరవించునట్లు జీవించకపోతే క్రైస్తవునిగా మనం ఫెయిల్ అయినట్లేనని తలంచాలి. క్రైస్తవ కుటుంబం అనేక కుటుంబాలను వెలిగించేదిగా ఉండాలి. మన వెలుగు లోకానికి ప్రకాశింపచేయాలి. దేవుడూ నమ్మక, లోకము నమ్మక జీవించు జీవితం వ్యర్థమని గ్రహించుకోవాలి. క్రైస్తవ కుటుంబస్థుల ప్రేమా, ఆప్యాయతలు ఇతరులను ఆలోచింపచేయాలి. తద్వారా వారు క్రీస్తునెరుగుటకు అవకాశం ఉంటుంది. అలా అందరికీ క్రీస్తును ప్రకటించుటకే మనం క్రైస్తవులమయ్యామని గుర్తించుకోవాలి. మనం మతాలు మార్చువారిగా లోకాన గుర్తింపబడరాదని బహుజాగ్రత్త కలిగి జీవించాలి. క్రైస్తవం మతంకాదని, పరిశుద్ధ గ్రంథంలో క్రైస్తవం అంటే మార్గమని ఉందని చాటాలి. లోకాన మతభేదాలు సృష్టించువారిలో క్రైస్తవులెట్టి పరిస్థితులలోను కానరాకూడదు. అపుడే దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు సహవాసానికి మనల్ని పిలిచిన పిలుపుకు సంబంధించిన 'నమ్మకాన్ని' నిలబెట్టుకొనువారమవుతాము. అట్టి నమ్మకం ఈ లోకాన ఎంతో శ్రేష్టమైనది. అందుకొరకే మన జీవితాలు అంకితమని చాటించు విధంగానే మన బ్రతుకుకాలమంతా సాగాలనే ఆశయం కల్గి ఉందాం! అలాగున నమ్మకమైనటువంటి జీవితం జీవించుటకు ఇష్టపడువారికి ప్రభువు సహాయం నిరంతరం ఉంటుంది. అటువంటి వారే తాము నమ్మిన నమ్మకాన్ని కడవరకు కాపాడుకొంటారు. ప్రభుత్వాలవల్ల, ప్రజలవల్ల మెప్పును పొందుతారు. మన బ్రతుకులలో ప్రభువట్టి సహాయం సంపూర్ణంగా దయచేస్తూనే ఉన్నారు. నమ్మకాన్ని నిలబెట్టుకొనుటలో మనకైమనం జాగ్రత్త పడదాం!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శ్రీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



భూమి మీద మనం కట్టుకొన్న ఆనకట్ట లు ఎన్నో ఉన్నాయి. దానికి ఎన్నో కోట్లు ఖర్చుపెట్టినవి నీళ్ళు నిల్వ ఉంచడానికి ఉపయోగిస్తున్నారు. అవసరమైన సమయంలో నీళ్ళు పోలాలకు వదలటం మనం తరుచూ వింటున్నవిషయమే. దేవుడు తన జ్ఞానంతో ఎన్నో నదులు సముద్రాలు సరస్సులు మొదల గువాటిని నిర్మించాడని పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది.

**ఆయన తన బలము చేత భూమిని సృష్టించెను తన జ్ఞానము చేత ప్రపంచమును స్థాపించెను.** ★

దేవుడు తన బలము చేత భూమిని చేసాను అని చెప్పున్నారు. తన జ్ఞానం చేత ప్రపంచాన్ని స్థాపించారని తన వాక్యంలో చెప్పారు. మాటలతో చెప్పి ఒప్పించే దేవుడు కాదాయన. చేతలతో చేసి దాన్ని తన పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించి ఉంచారు.

ఎంత పెద్ద నదులు, సముద్రాలు, సరస్సులు, మొదలగువాటికి దేవుడు ఇసుకను అడ్డంపెట్టి దానిని దాటకుండా తన బల మును చాటి చెప్పారు. **సముద్రము దాటలేకుండునట్లును, దాని తరంగము లెంత పొర్లినను అవి ప్రబలలేకయు, ఎంత ఘోషించినను దాని దాటలేకయు ఉండునట్లును నిత్య నిర్ణయముచేత దానికి 'ఇసుకను' సరిహద్దుగా నియమించిన నాకు వీరీరు భయపడరా?**

సరస్సుల కన్న పెద్దవి నదులు, నదుల కన్న పెద్దవి సముద్రాలు. వీటన్నిటికి దేవుడు ఇసుకను సరిహద్దుగా ఉంచినట్లు పరిశుద్ధ గ్రంథంలో చూస్తాం. భూమిమీదే కాకుండా కొండల్లో అరణ్యములలో ఎన్నో నీటిబుగ్గలు ఎన్నో జల పాతాలు దేవుడు మన కొరకు సృష్టించారు. మనం ఎంతో ఆనందముగా సంతోష ముగా వాటిని ఆస్వాదిం చాలని దేవుడు మన మీద ఉన్న అమిత మైన ప్రేమతో సృజించారు. వాటిని చూచి ఎంతో సంతోషిస్తారే గానీ అవి ఎలా పుట్టాయి? ఎవరు చేశారు అని ఆలోచించరు. ఒక్క సారి ఆలోచించండి.

**చెట్లు లేని మెట్టల మీద నేను నదులను పారజేసెదను. లోయల మధ్య ను ఊటలను ఉబుక జేసెదను. అరణ్య మును నీటి మడుగు గాను, ఎండిన నేలను నీటి బుగ్గలుగాను చేసెదను.** ★

అరణ్యమును నీటి మడుగు గాను ఎండిన నేలను నీటి ఊటల చోటు గాను ఆయన మార్చి వారు అచ్చట నివాసపురము ఏర్పరచు కొనునట్లును, పొలము లలో విత్తనములు చల్లి ద్రాక్షతోటలు నాటి వాటి వలన సస్యఫల సమృద్ధి పొందునట్లును ఆయన ఆకలి గొనినవారిని అచ్చట కాపురముంచెను అని అంటున్నారు. అంటే దేవుడు ఎండిన నేలలో నుండి కూడా నీటిబుగ్గను పుట్టించే శక్తిగలవాడని గ్రహించాలి. అట్టి బలం, జ్ఞానం ఆయనయందు కేంద్రీకృతమైయున్నాయని ఎరగాలి. అరణ్యమును నీటిమడుగుగా చేస్తారని వాక్యం ఎంతో స్పష్టంగా చెపుతుంది. అందును బట్టి సత్యవాక్యమును నమ్ముట అన్నివిధాలా మేలు.

**అరణ్యములో నీళ్లు ఉబుకును అడవిలో కాలువలు పారును ఎండమావులు మడుగులగును ఎండిన భూమిలో నీటిబుగ్గలు పుట్టును.** ★

ఎడారులలో ఎండతీవ్రత ఎక్కువ అయినను కొన్నిచోట్ల నీరులభించును. వాటిని అచ్చట నీటిమడుగులను పుట్టిస్తున్నారు. ఎండిన భూమిలో నీటిబుగ్గలు పుట్టిస్తాను అని దేవుని వాక్యం చెబుతుంది.

**ఎడారిలోనదులు పారజేయుచున్నాను.** ★


క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.


మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

# ప్రకటన గ్రంథము 23



**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **– ఎడిటర్.**

11:7 నందు ఈ ఇద్దరు సాక్షులు తమ సాక్ష్యము చెప్పుట ముగింపగానే అగాధములో నుండి వచ్చు క్రూరమృగము వారితో యుద్ధము చేసి జయించి వారిని చంపును అని చదువుచున్నాము. అయితే ఈ అగాధమునుండి వచ్చు క్రూరమృగము క్రింది విధముగా మూడు దుష్టశక్తులను సూచించుచున్నది. ఈ క్రూరమృగము ఒక సాతాను దూతలా సూచించబడియున్నాడు.

1. అగాధమునుండి వచ్చు ఈ క్రూరమృగము 7 తలలు మరియు 10కొమ్ములు కలిగియున్నది (17:7-8) కనుక ఇతడు అగాధము నుండి వచ్చు ఒక సాతాను దూత అయియున్నాడు.
2. ఇతడు అగాధము నుండి వచ్చుచున్నాడు (11:7, 17:8). ఇతడు దేవుడు పంపిన ఇద్దరు సాక్షులతో యుద్ధము చేసి ఇద్దరు సాక్షులను చంపును (11:7) ఒక సమయమున అగాధజలములలో ఉండినవాడు (17:8). యోహాను దినములలో భూమిపైన లేడు అగాధములో ఉన్నాడు. (17:8) ఇతడు చివరిగా స్వనాశమునకు పోవువాడు (17:8). ఇతడు సాతాను దూత అయినట్లుగా ఇందు గ్రహించగలము. ఈ అగాధము నుండి వచ్చు క్రూరమృగము ఒక మానవుని కూడ క్రింది విధముగా సూచించబడినది.
3. ఇతడు మానవుడు కూడ అయి యుంటాడు అనగా ఆ దినములలో ఆ సాతాను దురాత్మ ఒక మానవునిలో ప్రవేశించును (13:1, 13:18).
4. ఈ క్రూరమృగము 7 తలలు కలిగియున్నట్లు సూచించబడియున్నాడు (13:1, 17:3-11)
5. ఈ క్రూరమృగము తన తలలపై దేవదూషణకరమగు పేరులు కలిగియున్నాడు (13:1, 17:3)
6. ఈ క్రూరమృగము ఏడు తలలు మాత్రము కాదు, 10 కొమ్ములును ఈ పది కొమ్ములపై 10 కిరీటములు కూడ కలిగియున్నాడు (13:1, 17:3)
7. ఈ క్రూరమృగము చిరుతపులిని పోలియున్నాడు. చిరుతపులి గ్రీకు సామ్రాజ్యమును సూచించుచున్నది (13:2, 17:3, దానియేలు 7:6)
8. ఈ క్రూరమృగము యొక్క పాదములు ఎలుగుబంటి పాదముల యొక్క పాదము వంటివి. ఎలుగుబంటి మాదీయుల యొక్కయు పారసీకుల యొక్కయు సామ్రాజ్యమును సూచించుచున్నది (13:2, దానియేలు 7:5)
9. దాని నోరు సింహము నోరు వంటిది. సింహము మహా బబులోను సామ్రాజ్యమును సూచించుచున్నది (13:2, దానియేలు 7:4)
10. ఈ క్రూరమృగమునకు ఘటసర్పము అనగా సాతానుడు తన సింహాసనమును అధికారమును ఇచ్చెను (13:2) 2థెస్స 3:8-12 దానియేలు 8:24, 11:38).
11. పది మంది రాజులు తమ బలమును అధికారమును ఈ క్రూరమృగమునకు ఇచ్చెదరు (17:12-17)
12. ఈ క్రూరమృగము పది మంది రాజులలో ముగ్గురు రాజులను పడద్రోయును. ఆ తరువాత తమ అధికారము మరియు బలమును వారు ఈ క్రూరమృగమునకు ఇచ్చెదరు (17:12-17, దానియేలు 7:23-24)
13. ఈ క్రూరమృగము ఈ పది మంది రాజులను యేసుక్రీస్తునకు విరోధముగా హార్మెగిదోద్దను యుద్ధమునకు నడిపించును (17:14,19:19-21)
14. ఈ క్రూరమృగము మహావేశ్యను నిర్మూలము చేయును (17:16)
15. ఈ క్రూరమృగము యేసుక్రీస్తుతో తాను చేయు యుద్ధమందు భూరాజులకు మరియు వారి సైన్యములకు సైన్యాధిపతియైయుండును (19:19)
16. ఈ క్రూరమృగము యేసుక్రీస్తుతో తాను చేయు యుద్ధమందు చంపబడును. ఇందునుబట్టి ఇతడు ఒక మానవుడై యున్నాడని ఋజువు కాగలదు (19:20, దానియేలు 7:11, యెషయా 11:4, 2థెస్స2:8-11)
17. యేసుక్రీస్తుతో తాను చేయు యుద్ధమందు ఓడిపోతాడు మరియు అగ్నిగుండములో పడవేయబడును (19:20)
18. యేసుక్రీస్తు 1000 సంవత్సరముల పరిపాలన తరువాత కూడ యుగయుగము అగ్నిగుండములోనే ఉండును (20:10)
19. భూజనులు ఇతనిని చూచి ఆశ్చర్యపడుదురు (13:3, 17:8)
20. భూనివాసులు ఇతనికి నమస్కారము చేయుదురు (13:3, 13:8, 13:16-18, 14:9-11, 16:2, 20:4)
21. ఈ క్రూరమృగము లేక రాజు దేవునికి విరోధముగా మాటలాడును (13:5-6, దానియేలు 7:20, 7:25, 11:36)
22. ఇతడు ఈ యుగము యొక్క చివరి 3 1/2 సంవత్సరములు అధికారము కలిగి యుండును (13:5, 19:11-21, దానియేలు 7:25-27, దానియేలు 9:27, 12:7).
23. పరిశుద్ధులపై యుద్ధము చేయును (13:6, 14:9-11, 15:2-4, 20:4-6, దానియేలు 7:21, 8:25)
24. పరిశుద్ధులను జయించి వారిని చంపును (13:7, 14:9-11, 15:2-4, 20:4-6, దానియేలు 7:21)
25. అనేక రాజ్యములను అతడు ఏలును (13:7, 17:12-17, దానియేలు 7:23-24, 11:40-45)
26. అబద్ద ప్రవక్త ఇతనితో జతపనివాడుగా ఉండును (13:11-18, 16:13-16, 19:20)
27. ఇతడు అద్భుతాలు చేస్తాడు చేయు శక్తి కలిగియుంటాడు. (13:2-14, 16:13-16, 19:20, 2థెస్స 2:8-12)
28. అతని స్వరూపము విగ్రహము చేయబడును (13:2, 13:12-14, 14:9-11, 15:2-4, 20:4-6)
29. ఆ విగ్రహమునకు ప్రాణమివ్వబడును (ప్రకటన 13:15)
30. ఆ విగ్రహము తాను తన పనిని జరిగించును (13:15)
31. ప్రజలపై తన ముద్ర వేయబడును (13:15). ఆ ముద్ర అనగా అది (666) ఆ మృగము యొక్క పేరై యుండగలదు. లేదా ఆ పేరు యొక్క సంఖ్య అయి యుండగలదు. ఆ ముద్ర వేయించుకొననివారు చంపబడుదురు. ముద్ర లేనివారిని క్రయ విక్రయములు చేయకుండ బలవంతముచేయును (13:17-18, 20:4).
32. క్రూరమృగము యొక్క ముద్ర వేసికొనినవారు నరకములో పడవేయబడుదురు. ఇట్లు ప్రజలు నరకమునకు పోవుటకు క్రూరమృగము కారకుడు (14:9-11)
33. ఆ దినములలో ఈ క్రూరమృగము యొక్క ముద్ర వేసుకోకుండ తిరుగుబాటు చేయువారు ఉంటారు (15:12)
34. ఈ క్రూరమృగము యొక్క ముద్ర వేసికొనిన వారిపై దేవుని ఉగ్రత కుమ్మరించబడును (16:2, 16:10)
35. క్రూరమృగము సింహాసనము, రాజ్యము కలిగియుండును. దేవుడు తన ఉగ్రతను వీటిపై కుమ్మరించునపుడు మనుష్యులు వేదనలు అనుభవించుదురు (16:10-11)
36. ఈ క్రూరమృగము సాతానుతోను దయ్యములతోను ఏకమై యేసుక్రీస్తుతో యుద్ధము చేయుటకు లోకమందలి రాజులను పోగుచేయును (16:13-15) ఈ క్రూరమృగము సాతాను దూతను సూచించుచున్నట్లు (ఎ) 1,2 నందు గమనించాము. మరియు ఈ క్రూరమృగము ఒక మానవుని సూచించుచున్నట్లు (బి) 3 నుండి 32 నందు గమనించాము. అయితే ఈ క్రూరమృగము ఒక రాజ్యమును కూడ సూచించుట ఈ దిగువ గమనించగలము.
37. ఈ క్రూరమృగము గురించి ఉండినదియు ఇపుడు లేనిదియునైన క్రూరమృగము అని చెప్పబడినది (17:11) ఈ క్రూరమృగము 7 గురుతో పాటు ఒకడునై యున్న రాజు అని చెప్పబడింది. (17:11) ఈ క్రూరమృగము ఎనిమిదవ రాజు అని చెప్పబడింది (17:11) అనగామొత్తముగా 8 రాజులను గురించి ఇక్కడ వ్రాయబడింది. ఈ 8 రాజులు 8 రాజ్యములను సూచించుచున్నారు అనగా ఈ 8 రాజ్యములలో 6 రాజ్యములు గతించినవి అవి :

1. ఐగుప్తు రాజ్యము
2. అషూరు రాజ్యము
3. బబులోను రాజ్యము
4. మాదీయుల యొక్కయు పారసీకుల యొక్క రాజ్యము
5. గ్రీకు రాజ్యము
6. రోమా సామ్రాజ్యము

ఈ పై ఆరు రాజ్యములు కూడ అన్యజనుల రాజ్యములు అనగా అవి అన్యజనుల కాలములు, వీరంతా క్రమముగా తమ దేశమందు దాసులుగా ఉండియున్న ఇశ్రాయేలీయును హింసించిరి. వీరి తరువాత 7వదిగా నవీన రోమా సామ్రాజ్యము మొదటి 3 1/2 సంవత్సరములు ఇశ్రాయేలీయులను హింసించెదరు. ఈ నవీన రోమా రాజ్యము అలనాడు రోమా సామ్రాజ్యము ఏలిన రాజ్యముయందలి 10 రాజ్యముల కలయిక అయియుండును. దానియేలు 2:40-45 నందు పది వ్రేలు, దానియేలు 7:7-8 మరియు 7:19-24 నందు 10 కొమ్ములు మరియు ప్రకటన 12:3, 13:1, 17:9-17 నందు 10 కొమ్ములు అవి ఈ 10 రాజ్యముల గురించి చెప్పబడినది. ఎనిమిదవ రాజ్యము గ్రీకు రాజ్యమై యుండును ఎందుచేతననగా ఈ గ్రీకు రాజ్యము (ఒక క్రూరమృగము) ఇంతకు ముందు 5వ రాజ్యముగా ఉండెను కాని యోహాను దినములలో లేదు (17:8) అయితే ఈ రాజ్యము భవిష్యత్తులో అనగా చివరి 3 1/2 సంవత్సరములు వచ్చును (17:8).

17:10 నందు మొదటి 5 రాజ్యములు గతించినవి అని తెలుసుకోవాలి. 6వ రాజ్యము యోహాను దినములలోని రోమా రాజ్యములు. ఈ రాజ్యము గురించి 17:10 నందు ఒకడు ఉన్నాడు అని చదువుచున్నాము. మరియు 17:10 నందు కడమ వాడు రాలేదు కాని వచ్చును మరియు అతడు కొంచెము కాలముండును అని చదువుచున్నాము. అనగా నవీన రోమా సామ్రాజ్యము అనగా 10 రాజ్యము కలయిక మొదటి 3 1/2 సంవత్సరములు ఉండును. అనగా ఈ రాజ్యము 7వ రాజ్యము.

**(24వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

## 22. నేను నీకు తోడై యున్నందున వారు నీపైని విజయము పొందజాలరు

- యిర్మీయా 1:19



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

శత్రువులు నీపై యుద్ధానికి వస్తారు, నీతో యుద్ధము చేస్తారు గాని నిన్ను విడిపించుటకు నేను నీకు తోడైయున్నందున వారు నిన్ను గెలువలేరు అని ప్రభువు అంటున్నాడు. నాతో యుద్ధం చేయాలని చాలా మందికి ఉంటుంది. గాని నాతో యుద్ధము చేయుటకు ఎవరూ నా ఎదురుగా రాలేరు. అసూయ చేత వెనుక ఎన్నో మాటలు అంటుంటారు. నేను వాటిని లక్ష్యపెట్టను. వారి గురించి ఆలోచించుటకు కూడా నాకు సమయం లేదు. నాకు దేవునితో మాట్లాడుటకు, దేవుని మాటలు వినుటకే సమయము ఉంది. నా శత్రువులు నాకేమి చేస్తున్నారని తలంచుటకు ఆ సమయాన్ని వ ృథా చేయను. కొందరు అస్తమానం శత్రువుల గురించే ఆలోచిస్తారు. వారేమి చేస్తారో, వీరేమి చేస్తారు అని భయపడుతుంటారు. ఇంటి ముందు నిమ్మకాయ, దోసకాయ, కుంకుమ ఏవేవో పడి ఉన్నాయని అంటుంటారు. అవన్నీ నీకు అనవసరము. విశ్వాసులు అలాంటి మాటలు పలుకవద్దు. వారు నీతో యుద్ధము చేతురు గాని నిన్ను విడిపించుటకు నీ దేవుడైన యెహోవా నీకు తోడైయున్నాడు. గనుక వారు నీపై విజయము పొందజాలరు. ఇది దేవుడు తన బిడ్డలకు ఇచ్చిన వాగ్దానము. ఈ వాగ్దానము నీ జీవితములో అక్షరాలా నెరవేరుతుంది. యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికోవాలి. నేను 1992లో సేవ ఆరంబించాను. అప్పటినుండి ఈ క్షణం వరకు కూడా ఈ వాగ్దానము నా జీవితములో నెరవేరింది. ఇన్ని సంవత్సరాల నా అనుభవమును బట్టి ఈ వాగ్దానము ముమ్మాటికీ నెరవేరుతుందని నేను ధైర్యంగా చెబుతున్నాను. నీవు దేవుని మాటలను నమ్మాలి. నీపై పడే వారిని దేవునికి అప్పగించి ప్రార్ధన చేయాలి. అప్పుడు జయము నీదవుతుంది. నీ శత్రువులకు ఓటమి వస్తుంది. మహిమ దేవునికి చెందుతుంది.

ఈ వాక్కు యిర్మీయాకు ప్రత్యక్షమైంది. యిర్మీయా దేవుని చేత ఎన్నుకొనబడిన వ్యక్తి. ఇశ్రాయేలు ప్రజలకు తన ఉత్తమమైన జ్ఞానాన్ని అందించడానికి దేవుడు అతన్ని ప్రవక్తగా నియమించాడు. అతను 40 సంవత్సరములు ప్రవచించాడు. అయినా ఇశ్రాయేలు ప్రజలు దేవుని వైపు తిరుగులేదు. వారు అన్యదేవతలను అనుసరిస్తున్నారు. విగ్రహారాధన చేస్తున్నారు. వారు సరియైన త్రోవలో నడవాలనే దేవోక్తిని ప్రజలకు అందించిన గొప్ప కన్నీటి ప్రవక్త యిర్మీయా. ఆయన దేశం గురించి అంతగా ఆత్మభారం కలిగి ఉన్నాడు గనుక అతిక్రమం చేసే దేవుని ప్రజలు సత్యదేవున్ని వదిలిపెట్టి వంకర మార్గంలో వెళ్తున్నప్పుడు ఈ ప్రవక్త బాధకు, దుఃఖానికి లోనయ్యేవాడు. మొదట ఇతనికి దేవుని వాక్కులు వచ్చినప్పుడు భయపడిపోతాడు. దేవుడు జనములకు ప్రవక్తగా యిర్మియాను నియమిస్తానన్నప్పుడు యిర్మియా 'అయ్యో, నేను బాలుడను. నాకు మాటలాడుటకు కూడా శక్తి చాలదు.' అంటాడు. అప్పుడు దేవుడు నేను నీకు తోడైయున్నాను అని చెప్పి ఈ గొప్ప వాగ్దానము ఇచ్చాడు.

"యూదా రాజులయొద్దకు గాని ప్రధానుల యొద్దకు గాని యాజకులయొద్దకు గాని దేశనివాసుల యొద్దకు గాని, యీ దేశమంతటిలో నీవెక్కడికి పోయినను, ప్రాకారముగల పట్టణముగాను ఇనుపస్తంభముగాను ఇత్తడి గోడలుగాను నీవుండునట్లు ఈ దినమున నిన్ను నియమించి యున్నాను. వారు నీతో యుద్ధము చేతురు గాని నిన్ను విడిపించుటకు నేను నీకు తోడై యున్నందున వారు నీపైని విజయ్ంవంం పొందజాలరుబీ ఇదే యెహోవా వాక్కు."

-యిర్మీయా1:18,19

అవును. దేవుని పని చాలా కష్టమైన పనే. దేవుని సేవ ఎవరు చేయాలన్నా అవంతరాలు రాక మానవని యేసు ప్రభువే చెప్పాడు. ఇక్కడ యిర్మీయా పట్ల దేవునికి ఒక సంకల్పము ఉంది. ఆలాగే దేవుడు మనందరిని ఒక సంకల్పంతో ఈ లోకంలో నియమించాడు. ఒక పని కొరకు దేవుడు నిన్ను నిలబెడతాడు. ఆ దైవకార్యం నీవు చేసేటప్పుడు నీకు తప్పక ఎదురు శక్తులు ఉంటాయి నీవు ఎన్నో ఆటంకములను ఎదుర్కోవలసి వస్తుంది. నీవు ఒక మంచి పని చేస్తుంటే మనుషులు గొడ్డలి నూరి దాన్ని తెగనరుకుటకే చూస్తారు. కాని నీవు భయపడే అవసరము లేదు. " క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింసపొందుదురు."

– 2 తిమోతి 3:12.

కొన్నిసార్లు నీతో నీ భర్త లేదా నీ భార్య, నీ పిల్లలు సహకరించరు. నీ పొరుగువారే నీవు భక్తిగా, పవిత్రంగా ఉంటే సహించరు. నీవు గొప్ప పనులు చేపడితే వారిలో అసూయ పెరుగుతుంది. ఇలాంటి ఆటంకాలు తప్పక ఉంటాయి. నీకు ఎప్పుడూ ఏ శ్రమ ఉండదని దేవుడేమీ హామీ ఇవ్వలేదు. "లోకములో మీకు శ్రమ కలుగునుబీ అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమున జయించి యున్నాననెను." – యోహాను16: 33

అని చెప్పాడు. దేవుడు నీకు తోడుంటాడు కాబట్టి నీవు శ్రమల్లో ఉన్నా, నిప్పుల్లో నడిచినా, సుడిగాలిలో వున్నా అవి ఏవి నీకు ఏ హాని చేయవు. సత్యము కొరకు నిలబడి శత్రువులను ఎదిరించేటప్పుడు, ఆటంకాల గుండా వెల్లునప్పుడు దైవికమైన శక్తి నిన్ను ఆవరిస్తుంది కాబట్టి నీకు జయము నిశ్చయము. నీవు యుద్ధభూమిలో ఉండి పోరాడుతుంటావు. శత్రువులు నిన్ను ఎదిరిస్తుంటారు కానీ నీవు ఓడిపోవు. ఎందుకంటే దేవుడు నీకు తోడైయుండి జయమనుగ్రహిస్తాడు.

ప్రతి వాగ్దానమునకు ఒక షరతు ఉంటుంది. షరతులేనిదే ఏ వాగ్దానము లేదు. "కుటిలవర్తనుడు యెహోవాకు అసహ్యుడు యథార్ధవంతులకు ఆయన తోడుగా నుండును." సామెత – 3: 32

యథార్ధవంతులు ఆయన ముఖదర్శనము చేస్తారు. యథార్ధవంతులకు ఆయన తోడుగా ఉంటాడు. యథార్ధవంతులకు ఆయన ఏ మేలు చేయకమానడు. నీవు యథార్ధముగా ఉన్నావా? సత్యవంతునిగా ఉన్నావా? నీలో నీతిన్యాయం ఉన్నాయా? నీవు దేవుని ఆజ్ఞలను గైకొంటున్నావా? అలా చేస్తే నీకు ఎల్లప్పుడు దేవుని తోడు ఉంటుంది. దావీదు భక్తుడు పదివేల మంది దండెత్తి నాపైకి వచ్చినా నేను భయపడను అంటున్నాడు. అంతగా అతనికి దేవుని తోడు ఉంది. కొన్నిసార్లు నీకు ఉద్యోగ సమస్యలు ఉంటాయి. నీవు పైకిరాకుండా అధికారులు నీకు విరోధముగా రిపోర్ట్స్ వ్రాస్తుంటారు. చేయని నేరము నీ మీద మోపుతుంటారు. నీ ఇంక్రిమెంట్స్ నిలిపివేస్తుంటారు. నీవు ఉన్నత స్థాయికి వెళ్లకుండా ఆటంకాలు పెడుతుంటారు. కానీ దేవుడు నీకు తోడై ఉన్నప్పుడు అవన్నీ దొర్లిపోయి నీ త్రోవ సరాళమైపోతుంది. నీవు నీ చెడుతనాన్ని విసర్జించి దేవునియందు భయభక్తులు కలిగి ఉండాలి. నీవు క్రీస్తునందు యథార్ధముగా ఉన్నప్పుడు నీపైకి లేచువారిని ఆయన అణచివేస్తాడు. నిన్ను విడిపించుటకు దేవుడు నీకు తోడైయున్నందున వారు నీపైన విజయము పొందజాలరు.క్రీస్తునందుంటే నీకు ఎల్లప్పుడు జయమే.

## 23. నీ కాలు చిక్కుబడకుండునట్లు ఆయన నిన్ను కాపాడును

- సామెతలు 3:.26

నీ కాలు చిక్కుబడునట్లు, నిన్ను చిక్కించుకొనునట్లు శత్రువు వల వేస్తాడు. కాని ఆ వలనుండి దేవుడే నిన్ను తప్పిస్తాడు. నీ కాలు చిక్కుబడకుండునట్లు ఆయన నిన్ను కాపాడుతాడు. ఆయనే నీకు ఆధారముగా ఉంటాడు. మనము సాధారణముగా ఇతరులతో మాట్లాడేటప్పుడు ఈ మాటలు తరచూ వింటూ ఉంటాము. 'నేను ఒక పోలీసు కేసులో ఇరుక్కుపోయాను. నేనొక కోర్టు కేసులో చిక్కుకుపోయాను. పగవారు నామీద నింద వేశారు. మై పస్ గయా. నేను చేయని నేరం నా మీద మోపుతున్నారు. నేను చాచలా అమాయకుడను. నాకు ఆ తప్పు తెలియనే కాని వారు నన్ను చిక్కించుకునానరు అని అంటారు. ఇలాంటివి నీ జీవితములో చోటు చేసుకోకుండా ఉండాలంటే నీకు యెహోవా ఆధారంగా ఉండాలి. ఎల్లప్పుడు ప్రార్థన చేస్తూ కీడుకు దూరంగా ఉండేవారి కాలు చిక్కుబడకుండునట్లు దేవుడు వారి పాదములను కాపాడుతాడు. దేవుని నీతినియమాల్లో ఉండేవారికే ఈ వాగ్దానము సార్థకమౌతుంది.

'నా కుమారుడా, లెస్సయైన జ్ఞానమును వివేచనను భద్రము చేసికొనుము. వాటిని నీ కన్నుల ఎదుటనుండి తొలగిపోనియ్యకుము అవి నీకు జీవముగాను నీ మెడకు అలంకారముగాను ఉండును అప్పుడు నీ మార్గమున నీవు సురక్షితముగా నడిచెదవు. నీ పాదము ఎప్పుడును తొట్రిల్లదు. పండుకొనునప్పుడు నీవు భయపడవు నీవు పరుండి సుఖముగా నిద్రించెదవు. ఆకస్మికముగా భయము కలుగునప్పుడు దుర్మార్గులకు నాశనము వచ్చునప్పుడు నీవు భయపడవద్దు యెహోవా నీకు ఆధారమగును నీ కాలు చిక్కుబడకుండునట్లు ఆయన నిన్ను కాపాడును.' – సామెతలు 3:21-26

నీ కాలు చిక్కుబడకుండాలంటే నీవు ఏమి చేయాలి? నీవు జ్ఞానము, వివేచనను భద్రము చేసికోవాలి. వాటిని నీ కన్నుల యెదుటనుండి తొలగిపోకుండా చూసుకోవాలి. అప్పుడు నీకన్నీ ఆశీర్వాదములే. దేవుని వాగ్దానములను చులకనగా తీసికోవద్దు. ఏమి చేస్తే ఈ వాగ్దానము నాయందు నెరవేరుతుంది? నేను ఏ విధంగా ప్రవర్తిస్తే ఈ వాగ్దానము నా జీవితములో స్థిరపరచబడుతుంది? అని ఆ జ్ఞానము నీవు పొందాలి. ఈ వాగ్దానమునకు ముందు, వెనుక ఎన్నో షరతులు ఉన్నాయి. పరిశుద్ధాత్ముడు అలా మనకొరకు చక్కగా అమర్చి వ్రాసి ఉంచాడు. పరిశుద్ధాత్మ సహాయంతో నీవు వాటిని గ్రహించాలి. ముఖ్యంగా స్త్రీలు సులువుగా మోసపోతారు. వాక్యంలో చూస్తే మొదట హవ్వయే మోసపోయింది. కాని పరిశుద్ధాత్ముడు నీలో ఉంటే నీవు అలాంటి పనులు చేయవు. స్త్రీలు అందరినీ నమ్మి తొందరగా వలలో పడిపోతారు. అలాగని స్త్రీలు అబలలని నేను చెప్పట్లేదు. క్రీస్తులో ఉన్న ప్రతి స్త్రీ కూడా సబలే. సామర్థ్యంగల స్త్రీ అన్నింటిని వివేచించి గ్రహిస్తుంది. అన్నింటిని దేవుని యొద్దనుండి తెలిసికుంటుంది. కుటుంబాన్ని, సంఘాన్నే కాదు పరలోకరాజ్యాన్ని కూడా కట్టగలుగుతుంది.

ఒక స్త్రీ ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు ఒక స్టీలు వస్తువుల వ్యాపారస్తుడు 'పాతబట్టలకు క్రొత్త స్టీలు సామాన్లు ఇస్తాం' అని వచ్చాడట. ఆమె మెడలో ధగధగ మెరుస్తున్న నగపై అతను కన్ను పడింది. ఆమె పాత బట్టలు ఇచ్చి క్రొత్త సామాన్లు ఎన్నిక చేసికుంటుందట. అతను ఆమె మెడలో ఉన్న ఆ గొలుసును తెంపుకొని పారిపోయాడట. ఈ లోకము నిన్ను ఈ విధమైన మాయాజాలంలో పడేస్తుంది. అలా నీవు కీడులో పడిపోతావు. మరికొందరు వ్యాపారం అని అందులోకి దిగి కష్టార్జితమైన తమ డబ్బును పెట్టుబడిగా పెట్టి నష్టపోతారు. ఒకసారి ఒక సహోదరి నాదగ్గరకి వచ్చి అమ్మా, మేము కూడబెట్టుకున్న మా కష్టార్జితమైన 12 లక్షల రూపాయలు ఒక ఇన్వెస్టర్‌కు ఇచ్చాము. అతను మాకెన్నో ఆశలు చూపి చివరకు ఎక్కడికో ఉడాయించాడు. ఇప్పుడు అతని అడ్రస్ కూడా లేదు అని చెప్పింది. అలా ఆమె కాలు వలలో చిక్కిపోయింది. వారి కష్టార్జితం ఎటుపోయిందో తెలియదు. మరోరకం మనుష్యులు చిట్టీలు వేసి చాలా గొప్పవాళ్లం అవుదామనుకుంటారు. ఏనాటి కీడు ఆనాటికి చాలును. దేవా, ఈ రోజు నాకు తగినంత ఆహారమిచ్చి నన్ను తృప్తిపరచు అని ప్రతిరోజు ప్రార్థన చేయాలి. 10 లేదా 20 సంవత్సరాల తర్వాత నాకు ఏమౌతుందో ఇప్పుడే అప్పటికొరకు ఆహారాన్ని దాచుకోవాలని ఇలాంటి భయంకరమైన మోసాల్లో నీవు చిక్కుకోవద్దు. నీవు దేవునిలో ఉన్నప్పుడు ఆజ్ఞ నీకు దీపముగా ఉంటుంది. దేవుడు నీకు ఆధారంగా ఉంటాడు. అప్పుడు నీవు నీ మార్గమున సురక్షితముగా నడుస్తావు. ఇతరులతో సరియైన విధంగా సత్ సంబంధాలను కలిగి ఉంటావు. పరిమితమైన సంబంధాలు మితిమీరని, శృతి మించని విధంగా అందరితో మంచి సంబంధాలు దేవుడు నీకు అనుగ్రహిస్తాడు. నీమీద దృష్టియుంచి ఆలోచన చెప్పి ఈ లోకంలో నిన్ను చక్కగా నడిపిస్తాడు. దేవునితో నీకు గల సంబంధము బలహీనమైనప్పుడే నీ జీవితంలో అపశృతులు వినిపిస్తాయి. అప్పుడే నీవు ఇలాంటి మోసాల్లో, వలలో చిక్కుకుంటావు. నీవు ఎవరితో ఎలా మాట్లాడాలి? ఎవర్ని ప్రేమించాలి? ఎవర్ని దూరం పెట్టాలి? ఇవన్నీ ఆయన నీకు చక్కగా ఉపదేశిస్తాడు. దేవుని వాక్యము దీపము వంటిది. చీకటి అంధకారముతో నిండిన లోకంలో నీవు నీ అడుగు ఎక్కడ పెడుతున్నావో నీకు తెలియదు. లోకంలో తప్పకుండా నీవు జారిపోతావు, పడిపోతావు, శత్రువలయంలో చిక్కుకుంటావు. లేని ప్రమాదాలకు గురి అవుతావు. ఎందుకు ఈ వలలో నేను చిక్కుకుపోయాను అనే సందర్భాలు రాకుండా దివారాత్రములు దేవుని వాక్యము ధ్యానించు. అప్పుడు ఆజ్ఞ నీకు దీపంగా ఉపదేశము వెలుగుగా మారిపోతుంది. ఈ లోకంలో ఉన్నంత కాలం మనుష్యులకు ప్రవాహంలాగా శోధనలు వస్తూనే ఉంటాయి. కాని వాటిని గెలవడానికి పరిశుద్ధ వాక్యము ఎల్లప్పుడు నీ కన్నుల యెదుటనే నిలబడి ఉంటుంది. దేవుని ధర్మశాస్త్రం వారి హృదయంలో ఉంది గనుక వారి అడుగులు జారవని వాక్యం సెలవిస్తుంది. వాక్యము నీలో ఉన్నప్పుడు నీ కాలు చిక్కుబడకుండా ఆయన నిన్ను కాపాడుతాడు.




# Happy Easter : Pastor Thimothi



**Wish you and your Family a Happy Easter**
**May the joy and the power of resurrection of Jesus be your portion at this time of the year specially.**

'క్రైస్తవనాడు' యెడల ప్రేమతో దీన్ని పంపిన తిమోతి గారికి కృతజ్ఞతలు - ఎడిటర్

## విశాఖపట్నం గాజువాక ఇండస్ట్రియల్ బెల్ట్ ఆధ్వర్యంలో

# ర్యాలీ ఫర్ జీసస్

గాజువాక ఇండస్ట్రియల్ బెల్ట్ కు సంబంధించి పాస్టర్లు ఏప్రిల్ 20న 'ర్యాలీ ఫర్ జీసస్' జరిపారు. స్థానిక కాపర్లందరూ పాల్గొని ప్రభువును కీర్తిస్తూ ర్యాలీ చేసారు. విశాఖలోనైనా, గాజువాకలోనైనా ప్రభువును మహిమపరిచే ఎటువంటి కార్యక్రమానికైనా తగిన సహాయ సహకారాలందించుటలో ముందుంటారు 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు గారు. ఈ కార్యక్రమంలో వారూ పాల్గొన్నారు. పాస్టర్లందరూ సేవ ఘనంగా జరిపేట్లు ప్రార్థనలు చేసారు.




# మీలో ఐక్యత ఎక్కడుంది?! : బ్రదర్ రమేష్ కుమార్




**జూలూరుపాడు, తెలంగాణ :** ఏప్రిల్ ఒకటిన జూలూరుపాడు క్రీస్తు సంఘ ఆధ్వర్యంలో ఐక్యత-సమైక్యత కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో బ్రదర్ రమేష్ కూమార్, బ్రదర్ మధకర్‌లు వక్తలుగా పాల్గొన్నారు. క్రైస్తవులు ఏందుకు ఐక్యత లో లేరు కారణాలు ఏంటి అనే వాటి పై చర్చించారు. వీటిపై చాలా మంది సహోదరులు రకరకాలుగా స్పందించారు. జయశాలి పి.డి.సుందర్‌రావు సంబంధించినవారిని గురించి, అందులోంచి వేరై బోధలు చేస్తున్న విజయ్‌ప్రసాద్ రెడ్డి, వై.విజయకుమార్, డా.సత్యవేద సాగర్, బ్రదర్ సునీల్ తదితరులు సత్యాన్నే బోధిస్తున్నామంటున్నారు. అయినా ఒకరంటే ఒకరికి పడటంలేదు! ఎందుకు వేరుగా ఉన్నారు? సత్యబోధలోనే వారంతా ఉంటే కలిసే ఉండాలికదా? అందరూ కలిసి ఉండాలనే యేసు ప్రార్థించారానాడు. మరి వీరంతా ఆ ప్రార్థనకు ఎందుకు విలువ ఇవ్వట్లేదని, మీలో ఐక్యత ఎక్కడుందనీ ప్రశ్నించారాయన.

## విశాఖపట్నం బిషప్ ఎం.ఎ.పాల్ సందేశంతో..

# 300 మంది సేవకులతో సదస్సు

**దేవరాపల్లి విశాఖపట్నం జిల్లా :** కాశీపురంలో 300మంది సేవకులతో సదస్సు నిర్వహించారు స్థానిక కాపర్లు. ఈ సద్సుస్సులో బిషప్ ఎం.ఎ.పాల్ సందేశమిచ్చారు. 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు తదితర నాయకులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం అందరికీ విందు ఏర్పరిచారు. పాల్గొన్నవారిలో అనేకులు బిషప్ ఎం.ఎ.పాల్ సహకారాన్ని, మంచితనాన్ని కొనియాడారు. అటువంటి సేవకులు ఉండుట విశాఖపట్నానికి దీవెనకరమని భావించారు. పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు నిర్వాహకులు బర్నబాస్ తదితరులు.








మీ ప్రార్ధనాసహకారాలు, ఆదరాభిమానాలు పొంది మరో మూడు నెలల్లోనే 14వ, యేట ప్రవేశించబోతోంది 'క్రైస్తవనాడు' పేపరు. అందుకు దేవునికి స్తోత్రము. సహకరిస్తున్న మీకు మా వందనాలు - 'క్రైస్తవనాడు' కుటుంబాలు.

## విశాఖపట్నం ఏ ప్రాంతాన నరహంతకుడైనాడో అదే ప్రాంతాన యేసు సువార్తను ప్రకటించిన సేవకుడైనాడు

## యాసిడ్ శివ.. కాదు.. కాదు ఆయనిప్పుడు

# పాస్టర్ శివశంకర్ లాజరస్!

## గుడ్ ఫ్రైడే నాడు ..ప్లకార్డులతో వీధుల్లో సువార్త!









విశాఖలో హెచ్‌బి కాలనీ భాను నగర్‌లోనున్న సియోను మందిరం కాపరి పాస్టర్ శివశంకర్ లాజరస్. యేడాది పొడుగునా సంఘంలో లేక సంఘం ద్వారా ఇతర ప్రాంతాల్లో రకరకాల కార్యక్రమాలు చేస్తుంటారు. అలాగే సభల్లోనూ, సంఘాల్లోనూ ప్రసంగాలు చేస్తుంటారు.. చేసేందుకు వెళ్తుంటారు. ప్రతీయేటా సంఘస్తులకు కానుకలూ అందిస్తుంటారు. వాక్యం కోసం ఆరాటం కనబరుస్తుంటారు.. అందుకోసం ఎంత దూరమైనా వెళ్తుంటారు. తన సాక్ష్యం పుస్తకాన్ని ముద్రించి తాను వెళ్లిన చోటల్లా దాన్ని పరిచయం చేస్తుంటారు.

**విశాఖ బాప్టిస్ట్ సంఘాల్లో తగవులాటలు ఆగుతాయా?! పెద్దల్లో ఐక్యత కలిగేనా?! సంఘపెద్దలుగా సంవత్సరాలకు సంవత్సరాలే ఉండేందుకు ప్రయత్నించడంవల్లేనా ఈ తగవులాటలు! మే నెల 'క్రైస్తవనాడు' లో**



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.